నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY , OCTOBER 9, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES



కరీంనగర్: మార్కండేయ నగర్‌లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్

# కన్నారంలో ప్రగతి పండుగ

- రూ.133కోట్లతో పనులు
- ప్రత్యేక దృష్టిపెట్టిన మంత్రి గంగుల కమలాకర్
- నగరంలో నిత్యం విస్తృత పర్యటనలు
- ఏడు రోజుల్లో 50 డివిజన్లలో పెద్ద ఎత్తున అభివృద్ధికి శ్రీకారం
- నెల రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు
- ప్రజల్లో హర్షం

..వివరాలు 12లో

కరీంనగరం మెరుస్తున్నది. వీధివీధినా ప్రగతి పనులతో మురిసిపోతున్నది. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గంగుల ప్రత్యేక కొద్దిరోజులుగా నగరంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ.. ప్రారంభోత్సవాలు, భూమిపూజలు చేస్తుండగా ఎక్కడ చూసినా పండుగ వాతావరణమే కనిపిస్తున్నది. ఒకటికాదు రెండు కాదు క్షణం తీరిక లేకుండా వారం రోజుల్లోనే ఏకంగా 50 డివిజన్లలో రూ.133కోట్ల పనులకు శ్రీకారం చుట్టడమే కాదు నెల రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేయగా, యంత్రాంగం రంగంలోకి దిగింది. పనులను పూర్తి నాణ్యతతో వేగంగా చేపడుతుండగా, నగర ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

**- కార్పొరేషన్, అక్టోబర్ 8**





## అమ్మకు శ్రమ తప్పింది

స్కూల్‌లో అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉన్నది. రోజూ పొద్దున లేచి రెడీ అయ్యి ఇంటి దగ్గర టిఫిన్ చేసి స్కూల్‌కు వచ్చేసరికి ఆలస్యమయ్యేది. పాఠశాలకు ఆలస్యమవుతుందని భయం ఉండేది. ఇప్పుడు ఆ భయం లేదు పొద్దున ఇంటి వద్ద రెడీ అయ్యి స్కూల్‌కు వచ్చి టిఫిన్ చేయచ్చు. మా అమ్మకు శ్రమ తప్పింది. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం కేసీఆర్ సార్‌కు ధన్యవాదాలు.

**-పెర్క బాలాజీ, 5వ తరగతి, ప్రైమరీ స్కూల్ (పెద్దపల్లి కమాన్)**

# అల్పాహారం పిల్లలకు ఆరోగ్యం

**బెస్ట్ బెస్ట్.. బ్రేక్ ఫాస్ట్**

- పౌష్టిక విలువలతో టిఫిన్ పెడుతుండడంపై విద్యార్థుల సంతోషం
- సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామంటున్న తల్లిదండ్రులు



కరీంనగర్ : టిఫిన్ చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

తెలంగాణ సర్కారు తెచ్చిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం నిరుపేద పిల్లల ఆరోగ్యానికి వరంలా మారుతున్నది. సర్కారు స్కూళ్లలో ప్రతిరోజూ తీరొక్క టిఫిన్ పెడుతుండడంతో విద్యార్థులు నిశ్చింతగా చదువుకుంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం విజయవంతంగా అమలవుతుండగా, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. మానవతా దృక్పథంతో ఈ విప్లవాత్మక పథకానికి అంకురార్పణ చేసిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని చెబుతున్నారు.

**-హుజూరాబాద్‌టౌన్/ మానకొండూర్/ గంగాధర, అక్టోబర్ 8**

..మధ్యపేజీలో

## పేదల సొంతింటి కల సాకారం చేశాం

- డబుల్ బెడ్రూం ఇండ్లతో ఆత్మగౌరవాన్ని నిలబెట్టాం
- అర్హులందరికీ గృహలక్ష్మి కింద సాయం చేస్తాం ● మంత్రి కొప్పుల ఈశ్వర్

..వివరాలు 2లో

# అభివృద్ధి ప్రదాతను ఆదరించండి

.. 2లో

- పథకాల అమల్లో తెలంగాణ నంబర్‌వన్
- బీఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు న్యాయం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్
- సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లో పర్యటన
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం
- కల్యాణలక్ష్మి, మైనార్టీ బంధు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



ముస్తాబాద్ : మద్దికుంటలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్నరాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, నేతలు

